रजिस्ट्री सं डी - २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

|Price : Rs. : 40.00 Paise
మూల్యము : రూ. 40.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं. १ | नई दिल्ली | सोमवार | २३ आगस्ठ , २००४ | ७ निजा सावण | खंण्ड १३ |
| No. 1 | New Delhi | Monday | 23rd August, 2004 | 7 Nija Sravan | Vol. 13 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 23 ఆగష్టు 2004 | 7 నిజ శ్రావణం | సంపుటము 13 |

## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 26th August, 2002 / 3rd Sravana 1924 Saka**

**New Delhi, 1st April, 2003 / 30th Phalguna 1925 Saka**

The Translations in Telugu of the following namely :-

(1) The Provisions of the Panchayats (Extension to the Scheduled Areas) Act, 1996 (Act 40 of 1996); (2) The Powers of Attorney Act, 1882 (Act 7 of 1882); (3) The working Journalists (Fixation of Rates of Wages) Act, 1958 (Act 29 of 1958); (4) The Industrial Employment (Standing Orders) Act, 1946 (Act 20 of 1946); (5) The Seeds Act, 1966 (Act 54 of 1966) and (6) The Wild Birds and Animals Protection Act, 1912 (Act 8 of 1912) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) పంచాయతీల నిబంధనల (అనుసూచిత ప్రాంతములకు విస్తరణ) చట్టము, 1996 (1996 లోని 40 వ చట్టము); (2) ముఖ్తార్‌నామా చట్టము, 1882 (1882 లోని 7వ చట్టము); (3) వర్కింగు జర్నలి స్టుల (వేతన రేట్ల నియతీకరణ) చట్టము, 1958 (1958 లోని 29వ చట్టము); (4) పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తరువుల) చట్టము, 1946 (1946 లోని 20వ చట్టము); (5) విత్తనముల చట్టము, 1966 (1966 లోని 54వ చట్టము) మరియు (6) వన్య పక్షులు మరియు జంతువుల సంరక్షణ చట్టము, 1912 (1912 లోని 8వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50 వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు, భావించవలెను.

# వన్య పక్షులు మరియు జంతువుల సంరక్షణ చట్టము, 1912

## (1912 లోని 8వ చట్టము)

(18 సెప్టెంబర్, 1912)

కొన్ని వన్య పక్షులు మరియు జంతువుల సంరక్షణకు మరియు వాటిని కాపాడుటకు మెరుగైన నిబంధనలు చేయు చట్టము.

కొన్ని వన్య పక్షులు మరియు జంతువుల సంరక్షణకు మరియు వాటిని కాపాడుటకు మెరుగైన నిబంధనలు చేయుట ఆవశ్యకమైనందున, ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

**సంగ్రహనామము మరియు ప్రారంభము.**

1. (1) ఈ చట్టమును వన్య పక్షుల మరియు జంతువుల సంరక్షణ చట్టము, 1912 అని పేర్కొనవచ్చును.

(2) 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహితపూర్వము భాగము-బి రాజ్యములలో కూడియున్న భూభాగములకు తప్ప, యావత్ భారతదేశమునకు ఇది విస్తరించును.

**చట్టము యొక్క వర్తింపు.**

2. (1) ఈ చట్టము, ప్రప్రథమముగా అనుసూచిలో నిర్దిష్టపరచిన పక్షులు మరియు జంతువులకు అవి వన్య ప్రదేశములో ఉన్నపుడు వర్తించును.

(2) అనుసూచిలో నిర్దిష్టపరచబడినవికాక, రాజ్య ప్రభుత్వము, తమ అభిప్రాయములో, వాటిని సంరక్షించుటలేక కాపాడుట అవసరమని భావించునట్టి ఏదేని జాతికి చెందిన వన్య పక్షులకు లేక జంతువులకు ఈ చట్టము యొక్క నిబంధనలు, అధికార గజెటులో అధిసూచన ద్వారా వర్తింపచేయవచ్చును.

**నిషేధింపబడిన కాలము.**

3. రాజ్య ప్రభుత్వము, అధికారిక గజెటులో అధిసూచన ద్వారా, ఈ చట్టము వర్తించు ఏదేని జాతికిచెందిన వన్య పక్షి లేదా జంతువుకు గాని లేదా ఆడ లేదా యుక్త వయస్సురాని వన్య పక్షులు లేదా అట్టి జాతికి చెందిన జంతువుల కొరకు తన రాజ్య క్షేత్రములంతటా లేదా అందలి ఏదేని భాగములో పూర్తి సంవత్సరమును లేదా అందలి ఏదేని భాగమును నిషేధింపబడిన కాలముగా ప్రఖ్యానించవచ్చును, మరియు ఇందు ఇటు పిమ్మట రూపొందించబడిన నిబంధనలకు లోబడి నిషేధింపబడినట్టి కాలావధిలో మరియు అధిసూచనలో నిర్దిష్టపరచబడినట్టి ప్రాంతములో,--

(ఎ) అట్టి నిషేధింపబడిన కాలము ప్రారంభమునకు ముందు పట్టుకొనబడని ఏదేని అట్టి పక్షి లేదా జంతువును పట్టుకొనుట లేదా ఏదేని అట్టి పక్షి లేదా జంతువును చంపుట;

(బి) అట్టి నిషేధింపబడిన కాలము ప్రారంభమునకు ముందు పట్టుకొనబడని లేదా చంపబడని ఏదేని అట్టి పక్షిని లేదా జంతువునుగాని లేదా వాటి మాంసముగాని అమ్ముట లేదా కొనుగోలు చేయుట లేదా అమ్మబోవుట లేదా కొనబోవుట లేదా దానిని స్వాధీనమునందుకలిగియుండుట;

(సి) నిషేధింపబడినట్టి కాలావధిలో పట్టుకొనిన లేదా చంపిన ఏదేని అట్టి పక్షి నుండి లభించిన ఈకలు ఏవేని ఉన్నచో, అట్టి ఈకలను అమ్మట లేదా కొనుగోలు చేయుట లేదా అమ్మటకు లేదా కొనుగోలు చేయుటకు ప్రతిపాదించుట లేదా వాటిని స్వాధీనమునందు కలిగియుండుట—

శాసనవిరుద్ధమగును.

శిక్షలు.

4. (1) 3వ పరిచ్ఛేదమును ఉల్లంఘిస్తూ ఏదేని కార్యమును చేయు లేదా చేయుటకు ప్రయత్నించు వారెవరైనను, యాబది రూపాయల దాకా ఉండగల జరిమానాతో శిక్షింపబడుదురు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద అపరాధమునకుగాను ఇదివరకే దోషస్థాపితులై దాని క్రింద మరియొకసారి దోషస్థాపితులైన వారెవరైనను, తదుపరి ప్రతియొక దోషస్థాపనపై ఒక మాసము దాకా ఉండగల కాలావధికి కారావాసముతో గాని లేదా ఒక వంద రూపాయల దాకా ఉండగల జరిమానాతో గాని లేదా రెండింటితోగాని శిక్షింపబడుదురు.

వశపరచుకొనుట.

5. (1) ఈ చట్టము క్రింద శిక్షింపదగు అపరాధమునకుగాను ఎవరేని వ్యక్తి దోషస్థాపితుడైనపుడు, దోషస్థాపన చేయు మేజిస్ట్రేటు, ఏ పక్షి లేదా జంతువుకు సంబంధించిన అపరాధము చేయబడినదో ఆ పక్షి లేదా జంతువును లేదా మాంసమును లేదా అట్టి పక్షి లేదా జంతువు యొక్క ఏదేని ఇతర భాగమును వశపరచుకొనుటకు ఆదేశించవచ్చును.

(2) అట్లు వశపరచుకొనుట, అట్టి అపరాధమునకు 4వ పరిచ్ఛేదము క్రింద నిబంధించబడిన ఇతర శిక్షకు అదనముగా ఉండవచ్చును.

అపరాధముల సంజ్ఞానము.

6. ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు లేదా రెండవ తరగతి మేజిస్ట్రేటు న్యాయస్థానము కంటే తక్కువ హోదాగల న్యాయస్థానమేదియు ఈ చట్టము క్రింది అపరాధమును విచారణ చేయరాదు.

మినహాయింపు నిచ్చుటకు అధికారము.

7. శాస్త్రీయ పరిశోధన ప్రయోజనముల దృష్ట్యా అట్లు చేయుట వాంఛనీయమైనదని రాజ్య ప్రభుత్వము అభిప్రాయపడినయెడల ఎవరేని వ్యక్తికి 3వ పరిచ్ఛేదము ద్వారా శాసనవిరుద్ధమని ప్రఖ్యానించబడిన ఏదేని కార్యమును చేయుటకు అధికారము ఇచ్చుచూ తాను విధించునట్టి నిబంధనలు మరియు షరతులకు లోబడి లైసెన్సును మంజూరు చేయవచ్చును.

వ్యావృత్తులు.

8. ఈ చట్టములో నున్నదేదియు, ఎవరేని వ్యక్తి తనను తాను లేక ఎవరేని ఇతర వ్యక్తిని రక్షించుకొనుటకు వన్య జంతువును పట్టుకొనుటకు లేదా చంపుటకు లేదా సద్భావపూర్వకముగా ఆస్తిని రక్షించుకొనుటలో ఏదేని వన్య పక్షిని గాని, జంతువునుగాని పట్టుకొనుటకు లేదా చంపుటకు వర్తించునని భావించరాదు.

రద్దు.

9. 3వ పరిచ్ఛేదము మరియు అనుసూచి-2 రెండవ రద్దు మరియు సవరణ చట్టము 1914 (1914 లోని 17వ చట్టము) ద్వారా రద్దు చేయబడినది.

## అనుసూచి

(i) బట్టమేక, బాతులు, కామిలేడి పిట్టలు, అడవికోళ్ళు, చకోర పక్షులు, నెమళ్ళు, జీవం జీవక పక్షి, పావురములు, పూరేడు పిట్ట, రెగిస్థాన్ కోళ్ళు, రంగు ఉల్లాము పిట్ట, పదకంటం కోళ్ళు, ఉల్లాము పక్షి, నారాయణ పక్షి, బగుల పక్షులు, పాల పిట్టలు, లకుముకి పిట్టలు.

(ii) జింకలు, గాడిదెలు, మనుబోతు, దున్నలు, దుప్పిలు, మేకలు, కుందేళ్ళు, ఎద్దులు, ఖడ్గమృగములు మరియు గొర్రెలు.

సుభాష్ సి. జైన్
కార్యదర్శి భారత ప్రభుత్వము